వీరేశ్వరరావు, కేసాప్రగడ

చినరంగరావు

చిత్రాడ, 1920

Record no. 500

Vīrēśvararāvu, Kēsāpragaḍa

Cinaraṅgarāvu

Citrāḍa, 1920

Record no. 500

Bibliographic Record Target

వీరేశ్వరరావు, కేసాప్రగడ.

చినరంగరావు / ఇది కేసాప్రగడ వీరేశ్వరరావుగారిచే రచియింపఁబడినది ; చెలికాని లచ్చారావు గారిచే సంపాదింపఁబడినది.- చిత్రాడ : శ్రీరామవిలాస ముద్రాక్షరశాల, 1920.

38 p. ;22 cm.

Record no. 500

Vīrēśvararāvu, Kēsāpragaḍa.

Cinaraṅgarāvu / idi Kēsāpragaḍa Vīrēśvararāvugāricē raciyimpam̐baḍinadi ; Celikāni Laccārāvu gāricē sampādimpam̐baḍinadi.- Citrāḍa : Śrīrāmavilāsa Mudrākṣaraśāla, 1920.

38 p. ;22 cm.

Record no. 500

శ్రీరామవిలాసగ్రంథమాల 11.
శ్రీచలికాని లచ్చారావుగారు,
(సంపాదకుడు.)

చినరంగరావు.

ఇది

కేసాప్రగడ వీరేశ్వరరావుగారిచే

రచియింపఁబడి

శ్రీచలికాని లచ్చారావుగారిచే

సంపాదింపఁబడినది.



రచి

చిత్రాడ:

శ్రీరామవిలాసముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1920.

వెల రు 0—6—0.

పీఠిక.

విద్వత్కవీంద్రులారా ! యాంధ్రభాషాభిమానులారా ! యీ నవల బాలబాలికల కుపయుక్తమగు శైలిలో వ్రాసి మ. శ్రా. రా. శ్రీ సుదర్శనసూర్యనారాయణకవులకుఁ జూపించితిని. వారీగ్రంథము పూర్తిగాఁగాంచి వారియభిప్రాయమును వ్రాసి నాచేతి కిచ్చిరి. దానిని దీనియందుఁ బ్రకటించితిని. ఈగ్రంథము శ్రీరామవిలాసగ్రంథమాలాధికారులును యర్నగూడెంజమీందారువారును సద్గ్రంథరచనాధురంధరులును సత్కవిపోషకులును ఆంధ్రభాషాభిమానులును నగు శ్రీ చెలికాని లచ్చారావుగారి కంకితముఁ జేసితిని. ఈగ్రంథము వారు తమ గ్రంథమాలయం దొకపుష్పముగా జేర్చి నన్నాదరించి ప్రకటించిన వారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

నేను వ్యాకరణఛందోలక్షణగ్రంథపరిచయుఁడ గాకపోవుటచే నిందనేకదోషము లుండవచ్చును. విద్వత్కవీంద్రులును ఆంధ్రభాషాభిమానులును మన్నింతురుగాక. ఇందుఁగల తప్పులు దెలిపినచో ముందుకూర్పున సవరించుకొనియెదను. ఈచరిత్ర యిదివరలో దృశ్యప్రబంధముగా నుండియున్నది. నేనిప్పుడు దీనిని నవలారూపముగా రచియించితిని. ఆంధ్రభాషాభిమానులు దయతో వీక్షింతురుగాక.

ఇట్లు గ్రంథకర్త,

కేసాప్రగడ వీరేశ్వరరావు,

గాడిలంక.

అయ్యలారా !

“ చినరంగారావు ” అను నీనావల వ్రాసినకవి బాలుఁడు. ఇతనికవిత్వము మృదుమధురమై గ్రంథాద్యంతమువరకును మిక్కిలి రసవంతమై బాలబాలికలకుఁ బఠింపనర్హమై మిగుల కఠినపదములతో నిండియున్నది. ఈచిన్నగ్రంథమును టెక్స్టుబుక్కుకమిటీవారు స్కూళ్లయందు వాచకగ్రంథముగా నుంచినచో విద్యార్థులు నేర్చుకొనఁదగిన నీతులనేకము లిందున్నవి.

ఉ. శ్రీకరమై రసస్ఫురిత । చిత్రపదార్థ విరాజమానమై
ప్రాకట పూర్వరాష్ట్రతిలక । భాసురకీర్తిరమానిధానమై
లోకనుతప్రపూత కవి । లోకమనోహరభావ రమ్యమై
యీకవి రంగరాట్చరిత । మెంతయునొప్పును సర్వహృద్యమై.

భద్రాచలం తా॥
కూనవరం.

ఇట్లు,
సుదర్శన సూర్యనారాయణ కవులు,

సంపాదకీయ భూమిక.

—:o:—

ఇత్యాది సుప్రసిద్ధంబైన చరిత్రాత్మకమయిన కథ. ఈకథానాయకుఁడు పద్మనాయకకులసంభవుఁడయిన బొబ్బిలి (బెబ్బులి) వెలమవీరుఁడు. తమపురంబునకు వంశంబునకేఁ గాక దేశంబునకుఁ గూడ వన్నెఁదెచ్చిన జగద్విఖ్యాతంబయిన బొబ్బిలి యుద్ధచరిత్రగుఱించి నేనిచ్చటనుడువుట చర్వితచర్వణంబు. ఈతఁడు (చినరంగరావు) మాననీయమైన, పౌరుషాగ్రసరమైన, వంశంబునందు జన్మించి నిజధర్మానుచరణపరాయణుండయిన శూరశిఖామణి. ఈతఁడు తనయవక్రశౌర్యపరాక్రమాదులచేఁ బ్రచండమగు శత్రురాజవ్రజంబు బీచమణంచి జోధపురదుర్గచ్ఛేదంబుగావించి పురంబుస్వాధీనంబుచేసి నైజాముమన్ననలవడసి రణభేరినినాదంబుసేయ తద్భేరీనినాదంబు చినవిజయరామరాజునకు సింహస్వప్నంబయి మనంబు తల్లడిల్ల వెంటనే తన యాధీనంబందున్న బొబ్బిలిపురరాజవైభవంబును అశ్వమదేభాదిపారితోషికములతో నావీరవరునికి సమర్పించె. చినరంగరావు తనశౌర్యధైర్యప్రతాపాగ్నులచే శత్రురాజులపంకమడంచి యస్వాధీనమైన తనపూర్వులరాజ్యంబుఁ గైకొని బొబ్బిలిపురవర సింహాసన మధిష్ఠించి స్థిరకీర్తిప్రతాపవంతుఁడయ్యెను. చరిత్రాత్మకమైన ఈకథను యుద్ధాదివర్ణనలతోను, అతిశయోక్తులతోఁడనుఁ జదువరులకు విసుగుపుట్టునట్లు వ్రాయక గ్రంథకర్త క్లుప్తముగా, వినోదార్థముగాఁ జదువునట్లు వ్రాసి ముగించినందులకు నెంతయు సంతసమగుచున్నది. ఇంకను ఇట్టి వీరరసోద్దీపితంబులగు చరిత్రలునెంచి నవలారూపకముగా వ్రాసి దేశంబునకొసంగఁగోరుచున్నాఁడ. క్రొత్తగావ్రాయుటచే నక్కడక్కడ లోపములుండినను వానినంతగాఁ జదువరులు పరిగణింపకుందురుగాక.

ఇట్లు

16-11-20.

చెలికాని లచ్చారావు,
[illegible]

కృతిసమర్పణ.

మ. క్షితిపై బొబ్బిలిరాజవంశ్యసుతుఁడై • శ్రీరామభక్తుండునై,
హితుఁడై, శౌర్యపరాక్రమాదిగుణుఁడై • యీవిన్ బలిన్ భోజునిన్
సతులాఁ దంవగు రంగరాయుకథ నా • నందంబుతో భక్తితోఁ
గృతిగా [illegible] లచ్చరాయ గొను • మా యెంతో దయన్ జూచుచున్.

ఇట్లు

కేసాప్రగడ వీరేశ్వరరావు,

గ్రంథకర్త.

శుభమస్తు.

చినరంగరావు.

శ్రీ

ప్రథమప్రకరణము.

గీ. సకలభూమండలంబేలు • స్వామియైన
యజుఁడైయును హరియైన • యతని యందు
నుదుటవ్రాసిన వ్రాతను • గడవఁ గలరె
యఖిల విద్యావిశారదు • లాంధ్రులార.

భక్తజనపోషకా! పాపనాశకా! రాక్షససంహారకా! పుణ్యశ్లోకవిహారా! సర్వవ్యాపకా! కృష్ణా! నీలీలలు విలోకింప కడుదుర్ఘటము. నిరంకుశ ప్రతాపశౌర్యధైర్య సమన్విత శూరాగ్రేసర చక్రవర్తులగు పద్మనాయకవంశ రాకాసుధాకరులగు ప్రభువరేణ్యులచే జగద్విజయంబుగఁ బాలింపఁబడినట్టి బొబ్బిలిపురీ సింహాసనాసీనుండై యున్న నన్నిట్టి నిబిడాంధకారబంధురంబైన మశకనాదసంఘట్టమైన మలినకాంతి దుర్వాసనావిశిష్టంబైన కారాగృహంబునఁ గూర్చుండఁ జేయనెంచుట నీకిది ధర్మమే! ధర్మమేజయమ్మను వాక్యము రిత్త జేసితే దయాళూ! ఆపద్బాంధవా! నీవప్పుడెందుంటివి వేదసంచయంబుగైకొని యజ్ఞుని [illegible]చుటకై మత్స్యరూపంబుఁ దాల్చి దుష్టసోమకునిఁ బరిమార్చుటకై అంభోనిధిఁజొచ్చి సంచరించుచున్నాఁడవా! ఆదిదేవా! యనాథావన

లేక కూర్మంబుఁదాల్చి బలిష్ఠపాషాణమయ భీకరమై పాపచాలసకిరం
బైన మందరాద్రిని మోయుచుంటివా! నరకహంతకా! సంద్రంబున
మున్గియున్న నిలను కొమ్ముపై నిల్పుటకు వరాహరూపంబుఁదాల్చి ఆ
యబ్ధియందు దిరుగుచుంటివా! లేక భక్తాగ్రగణ్యబాలురగు ప్రహ్లాదు
ని హరినిజూపింపుమని శిక్షజేయుచున్న హిరణ్యకశిపుని వధింపఁజను
దెంచితివా! మఱియుగుజ్జురూపంబుబూని బీదపాఱుఁడవై త్రిపాదంబులు
మోపజాలుభువి బలినిగోరి పాతాళలోక ప్రభునిఁజేయుటకు యత్నిం
పుచుంటివా! లేక జామదగ్న్యుఁడవై నీ కుఠారాహతిని రాజమార్తాం
డసంఘమును నాశనముఁజేయ ప్రళయకాలరౌద్రాకార మూర్తివై వె
డలితివా! లేక పరమపతివ్రతాతిలకమగు సీతామహాదేవి వెంటరాఁగ
లక్ష్మణుండందనుండ పర్ణశాలాంతరాళంబున వాసంబుఁ జేయుచుంటి
వా! లేక మారీచ మాయాహరిణంబును వెన్నాడి వధింప సమకట్టి
యుంటివా! లేక రామకృష్ణుఁడవై దురాత్ములగు పూతన మొదల
గు ప్రచ్ఛన్ననిశాచరుల సంహరింపుచుంటివా! లేక పెక్కు పాషాణ
వృతమైన వర్షమావేగంటికురిపించ ఛత్రమువలె శైలరాజము
హస్తపద్మంబులఁదాల్చి యుంటివా! కృపామూర్తీ యేలనీకు నాపైద
య పొడమదు నేనేనపకృతియొనర్చితిని! ఏమనుచుంటివి? నిన్నురక్షిం
ప నేతెంచితిననుచుంటివా! సరే? యికనాజన్మ సాఫల్యత నొందినది.

కృష్ణా! యదునందనా! నీకిదే మ్రొక్కుచుంటిని. ఓకీ గోము
ఖ వ్యాఘ్రమా! విషపూతహేతిరూపకా! చోతా విజయనగరరాజా!
యిట్టిపాపకార్యంబు చేయనేల సమకట్టితివిరా? నేను మా మేన
మామగారి గృహమందుండ టక్కరిమాటలాడి మానుషమువీడి క్షత్రి
యనామ కళంకుఁడవై జగదప్రఖ్యాతవంతుఁడవై సకలజనదూషణ
పాత్రుండవై వంశనాశకుఁడవై, యిట్టికార్యమొనరించి మాయబు
చ్చి నారాజ్యము నాకిచ్చెదనని యసత్యవాక్కులను బల్కి సుఖ

న్న చోరుని చందంబున మత్తెక్కి ద్రోహహృదయమున నన్నీ చెఱ
యందుంచి నెరుటఁబడవైతివి నీవునిజమైన క్షత్రియుఁడ వెంతవరకును
గాదు. సింహపుకూనను దెచ్చి మందిరంబునగట్టినను అది నీయిచ్ఛాలీ
లవర్తింపసాగునే? రేచర్లవంశజన్మ గుణమణియై శౌర్యరాసియై రణ
రంగ విశారదతీవ్ర ప్రతాప దవాగ్నివీరుండగు గోపాలకృష్ణ రంగరా
య క్షమావల్లభునకుఁ బుత్రుఁడనై ధైర్యోత్సాహ సంగర రంగవి
లాసులగు భటవర్గంబుగలిగి ప్రఖ్యాతి పురుషస్తవ నీయులమైయున్న
నన్నును నావారిని మడపనెంచితివా! ఓ దౌర్భాగ్యదామోదరా!
వజ్రపుతునుకపై యెన్నిగిరులుఁబడినను వానికేమి కళంకముగలుగును?
భుజబలోద్రేకవంతుడవే యౌనువేని రమ్ము సంగర రంగంబున నిల్వు
ము. ననోడింపుము. లేక కరవాలంబున కెరయగుము. అటుగాక వ
నితాసమానా! మానాభిమానహీనా! విజయరామా! నీవెంత ప్రయ
త్నమాచరించినను నేనెన్నటికి నీహస్తంబునఁ జావను. శౌర్యధైర్యసా
హసబలపరాక్రమవంత వైరిహారణతేజోవంతుఁడైననాజనకునిపగఁదీర్చు
నంతవరకును పద్మనాయక వంశమునకెల్ల మేటికీర్తిదెచ్చి జగద్విఖ్యా
తిఁజేయబొబ్బిలిపురీ సింహాసనమధిష్ఠించువరకును రావువారిపరాక్రమ
మిదియనిచెప్ప నీశిరంబుదెగి క్రిందపడువరకును కనకమైనజెండక నీ
డెందమందు వసించియుందును. ఓకీయింతయేల! శౌర్యసంపన్నుఁడైన
గోపాలకృష్ణరంగరాయ బీజనిర్మితోద్భవమైన అస్మత్కాయంబున శో
ణితంబు ప్రవహించువరకు నీ వధాలోచనంబే చేయుచుందును. ఆహా
ఏమి! నాకీ కోపవహ్ని ఎంతప్రళయమున్ననేమి సకాలవర్షశోభితములే
ని సస్యసమూహమువలె నేనిందుండ నెవరినేమిచేయఁజాలుదును. కర
వాలంబున ఖండనముచేయుదమన్నను అట్టిపనిముట్టందేమియు లేదు.
పరాక్రమముచే భంజనంబుననిలుదమనుకొన్న ఒకండైనను నాకగుప
డదు ఏమిచేయుదును ఎంతమంది బంధుప్రజహితామాత్యవర్గంబున·

నై చింతిల్లుచుందును. ఓ పరమపతివ్రతా శిరోమణీ సతతాన్నదాత విశ్రుతకీర్తి విశారదశ్లాఘాపాత్రిణీ పద్మనాయకవంశపయఃపారావారరాకా సుధాకరీ! తల్లీ! జగ్గమాంబాదేవి పుత్రునికంటె ఎక్కుడుగ ప్రేముడితో గాంచుచు బుజ్జగించుచు కోరినవస్తు సముదాయమును ప్రేమతో నిచ్చుచు నాకుచీమకరచినంతనే నీకు తేలు కాటుగ లెదోచి మితిలేని యాదరముజూపుదానవు. నిన్నుఁబాసి చరింపవలసివచ్చినందున కెంతయో విచారించుచుంటిని. తల్లీ! హా! యశోదపట్టి కిప్పట్టున మన్నపై దయరాదు. కాలము మారినది, జనకా! ప్రచండమూర్తీ నీయట్టి బాహుబలోద్రేక సింహపరాక్రమశాలి కుద్భవంబై భవదీయనామాక్షరములు గైకొని లజ్జవీడి శౌర్యముదక్కి నేనీ చండాలరాజమందిరమున నివసించుచుండుట మీకును మీపితృపితామహులకును యిప్పటి పద్మనాయక వంశగౌరవోత్పన్నులకును మనవంశమునకును మిగులన గౌరవముసంఘటింపఁ బూనితిని. హా! పినతండ్రీ! వెంగళరాయా! నీపరాక్రమమునకును నీసాహస వితరణాది సత్కార్య సమూహమునకు నీయుత్కృష్ట జీవితమరణంబునకును యుష్మత్ రణరంగవిశారదనీయ సంచరణమునకును కళంకము దెచ్చితిని. అమ్మా! మల్లమాంబదేవి సహజసద్గుణ విరాజమాన పౌరుషవంతమై, సకల బుధజన కవిరాజమార్తాండ శ్లాఘాపాత్రమై, సకల సముచితపరివార ప్రేమాస్పద గుణభూషితమయ్యమై సురాసురయక్షరాక్షస కిన్నరసంతతి సారికారణగుణమణిస్తవనీయమై, భగవత్కరుణా కటాక్ష వీక్షణ ప్రసాదిత వరప్రసాదార్హారామమై యున్న భవదీయపతివ్రతా మహాత్మ్యమును కొనియాడుచు అట్టి జగజ్జేగీయమాన వర్ణనాతీతమైన నీశౌర్యధైర్యములకు వన్నెతరుగ జేసితినని చింతిల్లుచున్నాఁడను. తల్లీ! యిదేవందనము. నీపుత్రుని దీర్ఘాయుష్మంతుగా దీవింపుము. ఏమనుచున్నావు, సకల శత్రువినాశనంబుఁజేసి వర్థిల్లుమనుచున్నావా! అమ్మా! నా

కీ గండముఁదప్పుటయెట్లు! యీచెఱనుండి వెలికివచ్చినచో వైరిహారణ ప్రతాపరాసిమై వెలుంగు నాఖడ్గము ఎన్నిజీవముల చాచుటకు సిద్ధమొందుచున్నదో భగవంతా! నిరపరాధులయందును నిష్కాపట్యమానసులయందును నిజమార్గప్రవర్తకులయందును రాజభక్తిపరులయందును నాఖడ్గముపోవుట కాజ్ఞనీయకుము యిదేవందనము నీవేనాకుఁగతి? నీవేనాతోడు. నీదయఁగలిగినంతమాత్రమున యరులదున్మాడి పితృపితామహార్జితమైన మాబొబ్బిలిపురంబుగైకొని దివ్యరత్నస్తగితరత్నమయభూషితంబై దివ్యకీర్తి ప్రతాపశౌర్యరాసివర్గ సముదాయనీయులగు వెలమవంశ రాజమార్తాండ శిరోమణులు సుఖాసీనులై యుండ, తేజరిల్లుచుండు. వజ్ర, వైడూర్య, నీల, గోమేధిక, పుష్యరాగ, మరకతమాణిక్య, ప్రవాళాది నవరత్నభూషితంబై చెన్నొందుచుండు. నాసింహాసనమందధిష్టించి న్యాయముగా రాజ్యపాలనఁ జేయసమకట్టెదును. యదువంశతిలకా! రాధామనోహరా! రావణహంతకా! దుష్టజనవధాలోచనగుణకలా! నన్నొకఁదరిఁజేర్చి నీపుత్రునివలె భావించుకొనుము. నాప్రజల దుఃఖముఁబాపుము. నాశత్రువుకు దుష్టుఁడును చోరుఁడును మానహీనుఁడును నగు విజయరామరాజును జూపింపుము.

రెండవ ప్రకరణము.

—(o)—

గీ. సంతసము కొన్నిదినములు ◆ చింత కొన్ని
దివసములు నుండు భువియందు ◆ నెవరికైన
దనువు శాశ్వతమంచును ◆ దలఁచుచుండు
మూర్ఖజనులకు నేముండు ◆ ముందుజూడ.

దుష్టునకు దూరముగా నుండవలయును. ద్రోహులు క్రూరాలోచనపరులై, సతతము, సజ్జనులకుఁ గీడొనరింప దలంచి, జారచోరాది

ధూర్తకృత్యములు జేయసాహసింపుచుందురు. ఎటువంటి సుజ్ఞానియైనను, జ్ఞానశూన్యుని చెంతఁజేరియున్నను, పలుకరించినను, స్పర్శకలిగినను, తప్పక యజ్ఞానత్వమమరుంబు గలిగి, ప్రజామాసుండై వివేకహీనుఁడై చండాలసమానుఁడై స్నేహబాంధవ్యకేష్టచరితుఁడై తిరుగవలసివచ్చును. మధ్యాహ్నము పదిగంటలైనది. విజయనగరమునందున నొకమహాసభామంటపమునకు చెంతనున్నగదులవరుస చెంతరాజవీథితో, కౌమారవయస్కుఁడగు నొకపురుషుఁడు తనలోనేదియో ననుకొనుచు వాగుచు కార్యాలోచనపరుఁడై, కినుక జెందుచుఁ బోవుచుండెను. ఆ పురుషుఁ డెవ్వడైయుండును, పాఠకులారా, మనమాతని జూడగాంచుచు బోదమురండు అదిగో ఆపురుషుఁడేమి చేయుచుండెనో వీక్షించితిరా అమధ్యగదియందున్న నొకపురుషునితో నేదియో వాగ్ధోరణి నలుపుచుండెను. వినదమురండు.

పురు—చినరంగరాయా పాపమునీకెంత యాపదవచ్చినది. యింటసౌఖ్యముగా భుజించి నీతివాక్యముల బల్కుచు మిగులశ్లాఘ్యతగా మాటాడెడివాఁడవు. నిన్నుఁజూడ మిక్కిలి జాలిపొడముచున్నది.

చినరం—ఓదుష్టహృదయుఁడా, నాయాపద నీవుదెచ్చిపెట్టినది గాదు చిద్విలాస పురుషసింహుఁడగు ఆయదునందనుఁడగు శ్రీకృష్ణుడే యిట్టికార్యంబాచరించెను. ఆధర్మపరాయణభక్తజనవత్సలుఁడే నానోటినుండి నీతివాక్యములును నాయనీచరయందు గూర్చుండి యసౌఖ్యమనుభవించు యోగ్యతయుగలుగఁ జేసెను. యిందునకు నీవు విచారించిన నేమికార్యము. నిన్నుజూడనాకునుయెక్కువ జాలికలుగుచుండెను. అదనీదురదృష్టమును, నీనతీమఃఖకారకమును నీప్రగల్భశౌర్యసంహారణాకారణంబును, నైయున్నది. గావున దూరమాలోచింపుము. యిల్లలికినంతనే పండుగయైనదా.

పురు—ఓయీనీకొండొరులు సహాయములేక యింతనిర్భయత్వముగా మాటాడినందునకు మిక్కిలిసంతసించుచుంటిని. యింతపౌరుష పరాక్రిమ గర్వోన్మత్తుఁడవైయుండియు, నాటిదినమున మేమిటకు నిన్నుబద్ధుఁడగా దెచ్చుచున్నయెడ నీశూరత్వమెందరిగినది. పిట్టచిన్నది కూతఘనమనునట్లు మాటలతో నేమిపని నీకొకసంగతిచెప్పెదవిందువా.

చిన—[మహాకోపముతో]ఛీ నీచరాజవంశబడబానలా బానిసాదురాత్మ సింహపుకూన హరిణకూనకు బెదరిపారునా చోరుఁడవైశూరహీనుఁడవై, పాపకర్ముఁడవై, తుచ్ఛక్షత్రియవంశజన్ముఁడవై నందున యిట్టినీచకార్యంబున కొడబడి మాయుబుచ్చినన్నుఁదెచ్చితివి. ఓకీతులువా పౌరుషశాలివేనా యింటగాజులు తొడిగించుకొని కూర్చునియుండక నూరకె వాచాలతజూపెదవేల సంగ్రామసంతసంబున్నచో రమ్ము సమ్మర్దంబున నొండొరులము రణరంగోన్ముఖులమై పోరొనర్తము అధర్మనాజి నొనర్పకుము. ధర్మయుద్ధంబునకు వెరువకుము, కోడలకు బుద్ధిజెప్పి అత్తగంకుబోయెనన్నట్లు నీనీతిగుణమునకును నీప్రగల్భవాగ్ధోరణికిని నేనును సంతసించితిని నాకుఁజెప్పఁదలఁచిన సంగతి ఏమని?

పురు—నీవు కామసుఖంబెఱుంగక కడుగండకు పాలై కారుచీకటిమయమైన యీకారాగృహంబున నుండ నాకిచ్ఛగించుటలేదు. గావున నీకొకవనితామణిని పరిణయంబు చేసెదను. అలలనను వివాహమాడి యిక్కడనే వసించుచుండుము. నీకేమి కూడునకు గుడ్డకును లోటుజేయను.

చినరం—విజయరామరాజా! నీవింతబేలవని నేనెఱుంగను. వట్టిదౌర్భాగ్యుడవు మంచి చెడ్డలు నీయందు కానము నరికదా నీవంశమందు నేలేవు. నీవిట్టి యసందర్భప్రలాపనలాచరించకుము. నోటికిబుద్ధి

చెప్పుకొనుము. నాకు నీవు పరిణయంబు చేయుటా! నేను గ్రహించుటా! ఏమి యీ వాగ్ధోరణీ రసికత్వము గురువిందము తా మలినము తా నెఱుఁగక సంతసించుచుండునట చాలిక నూరకొనుము.

విజయ—సుఖములలోనికెల్ల సంసారమే మహానందసుఖము. అందువలన నీవు యెట్టులైనను పాణిగ్రహణ మహోత్సవము సల్పుకొని జీవించుట మంచిది. కానుమున్నత్తున్ జేయక మానదు. భిషగ్వరులు నిన్నవలోకించి మతిచంచలత కలుగునని నాతో ప్రతిదినమును వాక్రుచ్చుచుండినందున నేను నీతో జెప్పితిని. మీఁదట నీయిష్టము.

చిసరం—విజయరామా సంసారసాగరం దుఃఖం తస్మాజ్జాగ్రత జాగ్రత, సంసారము మహాంబునివంటిది. ప్రాణము క్షణభంగురము యిట్టితుచ్ఛ సుఖోన్ముఖునైయుండుటకు నాడెందమొప్పదు. నాజన్మదివసంబుననే బ్రహ్మ నాకు పరిణయంబు జేసెను. అది నా రాజ్యలక్ష్మియే కాలమానపరీక్షయ భీషణముచే దానిని బాయవలసి వచ్చెను. గావున, రాజా! నీవీవిషయమై వక్కాణింపకుము.

విజయ—సీ. సకలపరిపూర్ణ యౌవన ♦ సమయమందు
సతిని జేపట్టియుండకే ♦ సరసుఁడందు
సకలవిద్యా విశారద ♦ ప్రకటగుణుఁడు
సత్ప్రభుల చెంత నుండకే ♦ సరణి నందు.

నట్టిరీతిగానే, నీవును పైకి ఏమియు నెఱుఁగనట్లూరకుందువు. నీకు కన్య దొరకనేరదని యోచింపకుము. సకలవస్తు శుభ్రకాంతి కారకురాలును, సద్గుణవంతురాలును చక్కనిదియు నగు మా దాసిపుత్రిక పరిపూర్ణ యౌవనవంతురాలై పరిఢవిల్లుచున్నది నీవు తప్పక ఆవనితను బరిణయంబాడుము. నీకిది మంచికొఱకే నుడివితిని,

చిసరం—ఓరీ! వాచాటా! సదామత్త్యర్గాలోభనహృదయవర్తనా? సతతనీచసంగమాలోచనమానసా! రాజ్యమదాంధతచే నీ

పిట్లన నాకరవాలంబున్న యీసరికే నీప్రాణంబులు వీడును. నాకు వైవాహికం బొనర్ప నెంచినచో సరససద్గుణవంతురాలును సకలవిద్యావిశారదయు సకలాశ్వారోహణ చమత్కృతి సాహసవంతురాలును నైన నీసోదరిని నాకిచ్చి పెండ్లిఁజేయుము. లేక నీకు నాపై ప్రేమఁగలదేని యీ రాత్రి ఆమెతో సంభాషింతును. ఆమె నిటకుఁ బంపుము; యిదె సమంజసమైనకార్యము మీరు యోజనసల్పక ఆమానినీమణికిఁ జెప్పి పంపుము. యిఁక నీవేగుము. చాలవరకాయాసమొందితివి. చెట్టుచెడు కాలమునకు కుక్కమూతిపిందెలు పుట్టినట్టులీ వృథావచోడంబరము మానుము.

విజయ—"బుద్ధిః కర్మానుసారిణీ" అనురీతి నీదురదృష్టమున కెవ్వరుకర్తలు వాచాటా! ఆత్మశ్లాఘాపరాయణా! నోటికి వచ్చినట్లు ప్రేలకుము. నిన్నిదె తుదముట్టించెదను. ప్రేలినంతమాత్రమున బీచమడంపక యూరకుందునా! నక్కయెక్కడ! దేవలోకమెక్కడ! నీకును మాకును సహస్రాంశములు వ్యత్యయమున్నది. యిఁక నిట్టిదుష్టవచో గుంభనపు మాటలుఁ బల్కకుము. నీకీ చెఱయందే మరణమాసన్నముఁ గాఁగలదు.

చిసరం—కుక్క మొఱిఁగిన జంగమగౌరవంబునకు చేటువచ్చునా? యీప్రపంచమున మరణమనునది నీకును నాకును ఎల్లప్రజలకును వాటిల్లుచుండును. మరణమన్న నాకిసుమంతయు భీతి లేదు. చేతఁగాని మూర్ఖుఁడవౌటచే నీకాభీతి యుండవచ్చును. ఓరి! క్రూరచిత్తా నన్ను నధిక్షేపింప వచ్చితివా? నే నీ బందిగమందున్నంత వఱకు నీనోటనుండి రాఁదగనిదియుఁగూడ దినమునకు వేనవేలు ప్రొల్లుమాటలు వచ్చుచుండును. నీవిట్లు విక్రాంతమర్యాదహీనుఁడవై మితినెఱుంగక వాపోయినచో నీజీవితమిక నుండనోపదు. నే నొంటిగానుంటినని యోచింపకుము కొండంతదూది మాడ్చుట కొక అగ్నికణంబుఁ జాలదా ?

విజయ—[నవ్వుచు] ఓహో! ఏమి యీపరాక్రమము దిక్కు లేక నొంటరిగా నుండియు భుజబలపరాక్రమంబుఁ జూప సాహసించు చుంటివా! మున్ను నీతాతలు శౌర్యమునకుఁ వన్నెతే సాహసమా! నీ ప్రజలు పూర్వము మదీయ పితామహ సంగర రంగ భూప్రదేశమున నిశిత భల్లంబులు గైకొని పదతాడితభుజంగంబురీతి రణమాచరింప నీ వారుఁ బారిపోవుటెంతఁగలిగెనో యిప్పుడంతకంటె పదింతలు నీకును శౌర్యముఁగలుగ వచ్చును. పిల్లికండ్లుమూసుకొని క్షీరమ్ములు గ్రోలుచు తన్నెవరుఁ జూడలేదనుకొనుట వెలమవంశజన్మా! నీభీకరంబికఁ జూపనెంచక నొకమూలఁ గూర్చుండుము.

చినరం—ఓరీ! విజయరామాధమా! క్షత్రియకులాపశదా! శాత్రవదుర్నిరీక్ష విక్రమక్రీడా రంభులై సకలదిగంత దుర్గభుజబలార్జిత యశోధన విలాస గర్వోన్మత్త హరణ ప్రతాపవీర కరవాలధరులై సింహపరాక్రమ యుర్వరావరాహాంక వసుమతీభార దర్పోన్నతులై బొబ్బిలిపురీసర్వవర్ణ నోద్ధారపటిమ సామర్థ్యరాజ భావవంతులై యున్న గోపాలకృష్ణ రంగరాయప్రభువరుండగు మజ్జనకుని పరాక్రమస్ఫురిత కరవాలప్రభయాగ్ని మీయొక్క సకలసైన్యకరాశ్వ మూసాబూసి మొదలుగాఁగల ప్రతివారును నెఱుఁగుదురు. ప్రచండరుచికి చండిల మార్తాండమండలశత్రుభీకరసంహారరూపకుండైన మదీయపినతండ్రి వెంగళరాయ ప్రభురోషాగ్ని మీ సకలబంధు రాజభటసంఘంబును మీరును హైదరును మీయేలికయుఁగూడ నెఱుఁగుదురు. నిరర్గళప్రతాప భూతకదన భూతల భీతాభీత విమత శౌర్య పరాక్రముండైన, మదీయ మేనమామగారగు పాపరాయనిపరాక్రమము, బాగుగా, నిదర్శనముగా నీతాతచక్కఁగనెఱుఁగును, గావునసీవుమా మేటిశూరడవనియే గర్వోన్నతిఁజెందిన ఎట్లుదరిద్రుఁడు నేనుధనాధికారినైనచో రెండుహస్తంబుల భుజింతుననుకొనురీతి సకలమహీచక్రమున నీవేలదలంచితివి శా

బోటులును, అంతవరకేల నీమందిరభాగమున సకలసద్గుణవంతులును, సకలరణరంగ విశారద కీర్తిశాలులును, సకలవిద్యావిశారదామాత్యవర్గంబును సకలపౌరసంఘమును నెదుటను సకలరాజ మార్తాండసమక్షమంబున నీవును, నేనును, అంభోధరగర్జాసముజ్జృంభణరీతిని రణంబాచరింతము రమ్ము లేదేని ఎందేని బొమ్ము. నాయెదుట నుండకుము మాస్తంబున ఖడ్గంబు దాల్చుము ఖడ్గచోరుడవై నాకరవాలంబు గైకొంటివి నీకు యిచ్చవచ్చిన హేతినిమ్ము నిలువుము నీచానిలువుము గవాక్షము దీవింపుము సుక్షత్రియజన్ముఁడవైనచో వెనుఁదీయవు తుచ్ఛవంశజన్ముఁడ వౌదువేని మఱలుదువు అని రంగరావు మహాభీషణమూర్తియై పలికెను. విజయ రామరాజు నిశ్చేష్టుఁడై ఓరీ పంచమదివసంబులయందు నీదేహంబున ప్రాణంబులుండవు జాగ్రత్తనుండు మని చెప్పి రయంబున అచ్చోటుబాసి నిజాంతఃపురసౌధోపరిభాగముకుఁ బోయెను.

మూడవప్రకరణము.

—:0:—

శ్లో॥ కర్పూరధూళీ రచితాలవాలః కస్తూరికా చందన దోహదశ్రీః
పన్నీర నీరైరభిషిచ్యమానః ప్రాక్స్వగుణం ముంచతికింపలాండుః

(నీతిశాస్త్రము.)

కర్పూర ధూళిచేపాదుకట్టి, కస్తూరీచందనాదిసుగంధద్రవ్యములు మూలమునందిడి దోహద ద్రవ్యములుగాజేసి పన్నీరుచే దానిని ముంచెత్తినను నీరుల్లి యొక్క దానికి స్వభావ సిద్ధమగు దుర్వాసన విడువదుగదా! సహజముగా ప్రతివాడును యీప్రపంచంబును భానుడుదయించిన ద్రవ్యార్జనము చేయుటకును భానుడు అస్తమించిన విషయానుభవము చేయుటకును యత్నింతు రేకాని తమ యాయుఃప్రమాణము సూర్యుని రాకపోకలచే ననుదినము క్షీణించుచున్నదని గ్రహించి బా

రాపుత్రి గృహక్షేత్రములాదిగాఁగల్గు సుఖంబులదేల తత్తరపడుచుండుట లోకవిదితమే! అట్లు, విజయరామరాజు యంతఃపురంబునకుఁ జని జగన్మహనీయ మూర్తియైన చినరంగరాయప్రభుని పరాభవింపదలచి దాసీపుత్రిక నొకదానినిబిలచి నేవియోకొన్నిమాటలాబోటి కెరిగించి, యీకార్యమందీవు మిగులచమత్కృతిఁ జూపవలయునుసుమా యని బహూకరించెను. ఆవనితయు, మిగులవేడుకగా నలంకరించుకొని కమనీయకాంతితో బందీగృహంబుననున్న పద్మనాయక పుత్రికుని చెంతకరిగి మెల్లనొకచోనిలుచుండెను. అప్పుడుపాళఁలారా మనరావువంసతిలకుఁడు భగవద్ధ్యానాపరతంత్రుఁడై, భక్తహృదయుఁడై, అప్రతిమవతపోనిధిలై నొకచోట జారగిలంబడి నేదియో యాలోచించుచుండెను. అప్పుడీయువతి, మెల్లగ ఓయతులపరాభవ పురుషకేసరమా మదీయపరిష్కరణలీలగా నొకసారి ప్రసంగింపుము. అనంతరతాన్యతతేజా, భవదీయనామాక్షరములెవ్వి? తమపురంబెద్ది యిట్టిఇర్లవేదనామయమైనబందీగృహంబునుండ నేమికతముపూర్తిగా వక్కాణింపుడు అనికరుణారస భూయిష్ఠహృదయురాలై వలమూనమీన మిథునోపమలోలవిలోచనయై, మెల్లగాఁ బల్కెను. అప్పుడురంగారావు మిక్కిలి యోగత్వముతో బాలికా నీవెవ్వరిదానవు? నీపేరెయ్యది, ఎందుకీబందిగమునకు రానైతివి. తడవుఁజేయకఁ జెప్పి నీవరుగుము.

బాలి—ఆర్యా, నేరాజపుత్రికను నానామాక్షరములు ముందుఁజెప్పెద నేనుభవదీయదాసురాలను, నన్నుఁగటాక్షింపుము.

చినరం—వనితా, నీవెవరి పుత్రికవు.

బాలి—వెంక—(తొట్రుపాటుతో) విజయనగరరాజు పుత్రికను.

చినరం—(ఆలోచించి) ఏమి, ముందునచేదో పల్కఁబోయి దానిమార్చితివి నీవు రాజపుత్రికవు.గావు.

బాలి—చంద్రప్రకాశా! తొట్రుపాటేమియులేదు, నాకోర్కెఁదీర్త్తువేని నిన్నీ బందిగమునుండి, దీసికొనిపోయి, నాగృహంబునఁజేర్చి నిన్నానందాబ్ధి నోలలాడింతును.

చినరం—మగువా నీగృహమిక్కడి కెంతయున్నది.

యిక్కడకు సమీపమునసున్న కోటబహిర్ద్వారముననున్నది. కాదుకాదు నేనురాజపుత్రికనైనప్పుడు నాగృహమెక్కడనుండును. అంతఃపురముననే నానివాసము.

చిన—బాలికనూఁగకొనుము నీవికమాటాడినచో మాటఁదక్కదు. సత్వరమనీగృహంబునకుఁబొమ్ము యీదినమున వనితలతో మాట్లాడనుకూడదు.

బాలి—అయ్యా నేవనితనుగాను.

చిన—మరెవ్వతెవు.

బాలి—బాలికను.

చిన—వనితకును బాలికకును భేదమేమైన నున్నదాఏమి?

బాలి—లేకేమి దానికిదీనికినిశతాంశము వ్యత్యయమున్నది.

చిన—ఆవ్యత్యయమేదో జెప్పఁగలవా?

బాలి—వనితయన, పురుషునిభంగపెట్టి వానివలన ధనముఁగైకొని భర్తను డాగి సంచరింపుచు వానిచేభ్రమింపఁబడి తనచమత్కృతతఁజూపునది, బాలికబేలయైతనంత తానే మక్కువగల పురుషునిబిలచి కార్యములు నెరవేర్చుకొనుచు, యిచ్చగించుచుండును. గావున నేను బాలికనుగాని వనితనుగాను.

చిన—అహాయేమిమంజులభాషణ బాలికా అందులకిప్పుడేముందువు.

బాలి—నన్నుఁ గామకేళిఁకలందేల్చి తనియింపవేడెదను.

చినరం—హరిహరీ బాలికా నేనట్టితుచ్ఛపుపనికొడఁబడను పరవనితాపేక్షకుఁడఁగాను యికనన్నుపలుకరించినచో నేపలుకను. నన్నుఁబిలువకుము నీదారిని నీవుపొమ్ము.

బాలిక—రెండుమూడుసారులు బిలచెను. రంగరావుమారుబలుక లేదు, దాసీపుత్త్రిక యిఁక నేమిచేయును, పులిపిల్ల పిల్లిపిల్ల కుఁజిక్కునా! అనుకొనుచు, ముఖముమాడ్చుకొని రాజమందిరమునకుఁబోయి, దీనిరాకను నిరీక్షించియున్న విజయరామునితో యిక్కడజరిగిన వృత్తాంతమంతయుఁజెప్పినది, పిల్లకాకేమెఱుంగు నుండవిలుదెబ్బయనురీతి యీవిజయరాముఁడేమెఱుంగా వెలమక్షత్రియుల శాంతము, దాంతము, జగద్విఖ్యాతము, శూరత్వము ఎప్పటికేదిప్రయోగింపవలయునో, అప్పటికాగుణాస్త్రంబుల ప్రయోగింతురు. విన్నఁబోయిన ముఖమున విజయరాముఁడుసరే, వానికాయువు మూడినది. యిఁకస్సైపను అనిక్రోధారుణితలోచనుండై కాంతలోలత్వమున కేగెను.

నాలుగవ ప్రకరణము.

—:0:—

శ్లో. జాడ్యంహ్రీమతి గణ్యతేవ్రతరతేదంభః శుచౌకైతవం
శూరేనిర్ఘృణతామునౌవిమతితాదైన్యం ప్రియాలాపిని
తేజస్విన్యవలిప్తతాముఖరతావక్తర్యశక్తిఃస్థిరే
తత్కోనామ గుణోభవేత్స గుణినాం యోదుర్జనైర్నాంకితః
(నీతిశాస్త్రము)

ఆహా! సకలమహానాయక సంస్తవనీయుఁడైన చినరంగరాయచక్రవర్తి నేటికైదు సంవత్సరములనుండి విజయనగరరాజాధీన బందీగృహనివాసుఁడై, మితిలేనివిచారణాశ్రితుఁడై, సకలబంధుదూరుండై, వికలమానసహృదయుండై చింతాక్రాంత సాగరుండై నొంటిగాజీవింపవలసి వచ్చెను. విజయరామరాజ మందిరంబుఁజొచ్చి ఏరీతి నీపురుష

సింహమును వెలికిఁదెత్తును. నాకార్యంబెట్లీడేరును? దైవమా! నేనేమిచేయుదును. అక్కడ జగ్గమాంబాదేవి నన్నును మావారినిఁ బిలిచి యీకార్యంబు మావలనఁగాఁగలదని మితిలేని శోకంబునఁ జెప్పినది. ఆమె కోరికీడేర్ప సమకట్టుటకుఁ భగవంతా! నీవు మాకుఁదోడ్పడుము. యింద్రాదిదేవతలారా! మీరు రక్షింపఁ బూనుఁడు. రంగరాయఁడు శూరకులాగ్రేసరుఁడు రంగరాయఁడు సకలవైరిహర ప్రకాశకుఁడు రంగరాయఁడు శత్రుందు శరణన్న రక్షించు మహాదయశాలి రంగరాయ ప్రభుండు విశుద్ధవర్తనుండు శ్రీరమణీవరమూర్తి భువనస్తవనీయ జయాభిరాముఁడు, శ్రీరామపదారవింద సేవకుఁడు, అట్టిభక్తపరాయణుని సచ్చరితుని దివ్యమూర్తిని యిట్టి యిక్కట్టులఁబెట్టుట కాదేవదేవుఁడెట్లొప్పె? దుర్మార్గున కాయువెక్కువని దుష్టుఁడగు విజయరాముని మోసకృత్యమే కొనసాఁగినది. యిఁక నేతడవుఁ జేయఁదగదు. విజయరామ మందిరముఁ జూడవలెను. యిది కడుదుర్ఘటము. ఎట్టులీకార్యము సమఁగూడును. [ఎదుటనేదిమోచూచి] అదిగో కోట రక్షకులు ఏదో మాటలాడుచుండిరి. వారికిఁజెంతఁబోయి నేదేనియుక్తిపన్నవలె, మాయమాయచేతనే జయింపఁ బడవలెనుగదా? ప్రపంచకమంతయు యిప్పుడు మాయచే నిండియున్నది. క్రూరకృత్యములు హెచ్చుపెరిగియున్నవి. వావివరుస లడుగంటెనవి. ఘోషాయను శ్వ్యారవంశమణిఁ దొలఁగినది. యీప్రపంచమున సుకీర్తివిశారదులగు పద్మనాయకవంశంబునఁదప్ప తక్కిన యావజ్జాతులలోను యీలక్ష్మి నిలచినది కాదు. ప్రపంచమా! నీవింతలజ్జలేని దానవైతివేమి? నీకు మానాభిమానములు లేక ఎల్లెడలపాడుఁ జేయుచుంటివి. శ్రీకృష్ణా! లోకప్రభూ! నేవచ్చినపని నెఱవేర్చ నీవునాకుఁ దోడ్పడుము. అని కోటబహిర్ద్వారమున యిరువురుభటులు మాటాడుచుండ వారిచెంతకుఁ బోయికూర్చొనెను.

1 వభటు—ఓరీ వెంకటయ్య మనరాజోరుదీస్కొచ్చిన రాజుగా రెవరురా?

2 వభటు—ఓరెరెగవంటాీ, ఆర్ని బొబ్బిలిరాజా మారాజే,

1 వభటు—ఏంటాీ! బొబ్బిలిరాజుగారా ఆరు ఆరెల్లదొరికే(రా యీరికి.

2 వభటు—మనరాజోరు, మాయజేసారంటాీ లేకపోతే ఆరెక్కడ మనాీజెక్కడరా.

1 వభటు—ఆలాగ చెప్పరా మఱి బొబ్బిలోరు మాపొగ్సువంతులాీ

2 వభటు—నీకేం తెలుసునురా ఆరిపస ఆరుకత్తట్టుకొని యుద్ధవులో కొచ్చేరంటే బ్రిమ్మదేవుడే కాలునిల్కపారిపోతడురా.

1 వభటు—యిప్పుడా రాజోరునెక్కడుంచారాీ మనరాజోరు

2 వభటు—కోటలోనున్న నూసలగదిలో కూకోబెట్టారా

1 వభటు—ఆలాశెప్పుమరి పాపమింకేసేయును ఆఁకర్మంఆలాగుంది.

2 వభటు—యీ మాలరాత్రిగందా ఆర్ని సంపడం ఏంజర్గుతదోచూడచ్చు ఆమారాజీతలకొత్తె యీరుఆరుఆగుతారెంటాీమేకల్ని నర్కినట్టునర్కుతాడుగాని

1 వభటు—ఎక్కడ నర్కుతారోగందా పాపము.

2 వభటు—ఎరగవంటాీ యీామూరికిక్కడేనున్నది పెద్దడివి ఆయడివిలో చంపేత్తారంటాీ బాబు (ఏడ్చెను)

1 వభటు-ఒరీనువ్వూరుకోరా కాన్చేపునేనేడుత్తాను. (ఏడ్చును)

2 వభటు—ఒరే మనమింకపోదారిపద, రాజోరుకోప్పడతారు

1 వభటు—మరిపద శానాయ్యా వారునిష్క్రమించిన వెంట

నే మనచెంతకూర్చున్న బాలాజీయును సేవకుఁడు మేనుకంపింప నేమియుఁ దోఁచక పిచ్చివానివలె నటనుండి యేదియో యోచించుచు మఱియొక వీధికిఁబోయెను.

అయిదవప్రకరణము.

—:o:—

క. గిరియెక్కి పడిన ధరాసా, గరమున మునిఁగినను పావకము జొచ్చినఖీ
కరఫణుల తోడనాడిన, మరణమకాలమునరాదుఁ మహినెవ్వనికిన్
కా॥మ॥లు.

హా! దైవమా! నాప్రాణములేఁకనిల్చునట్లుగా గ్నింపవు :అక్కటా! పద్మనాయక వంశ సంభూతుఁడనగుటచే జీవములు మాత్రమో బొందిఁ బోవిడకూరకె చింతించుచు శౌర్యపరాక్రమములు నూపవిచ్చగించుచున్నయవి. ఆహా! తల్లీ! మల్లమాదేవి శోత్రప్రియనుతై సునారసంబులొల్క నీపలుకులాలింప నేఁచ్చుకుంటిని. శంకరా! ఏలనీకరుణారసము ప్రవహింపఁజేయవు అయ్యో! ఎటుకదలుటకును శక్యముగాకున్నది. నన్నీదురాత్ముర్గులెందు వధింతురోగదా! ఎందువధించిన నొక్కటే యిట్టి వెలమ వంశకళంకుఁడనగు నేనిఁక జీవింపఁగూడదు. కాని కంఠగత ప్రాణుండనై యున్నంతవఱకును సంగరంబుచేయుఁదమన్నను దానికిఁగూడ నశక్తుఁడనైతిని. ఇఁకనేమిచేయుదును అనిబంధింపఁబడి కొనిపోఁబడుచున్న చినరంగరావు దుర్మార్గులచేఁ బ్రాణంబులు పోవునేమోయని మిగుల విచారింపఁజొచ్చెను. బంధకులు నేమియుఁ బల్కక వధోద్యోగచేతస్కులై భైరవాలయమునకుఁ గొనిపోవుచుండిరి. ఎల్లెడల నంధకారబంధురమయింబై యొప్పుచున్నది. కాళికాలయము చెంత నాచినరంగరావుని దింపఁబోవు సమయంబున భుజబలపరాక్రమవంతులైన యిరువదిమంది శూరులు వారలపైఁ బడి త్రుంటి

కాలములో సంహరించి యారంగరాయుని కట్లు విప్పి విచారసాగరంబున నీదులాడుచున్న యాతని మనంబునకు శాంతికలుగ నుపచారములు చేసి, "అయ్యా! ఏమి సెలవు? మేము చామర్లకోటనుండి వచ్చినాము. జగ్గమాందేవిగారు మమ్ముల బంపినారు. మీవధోకర్తవ్యము నామె యెఱింగిరి. వెంటనే బయల్వెడలి మే మీపురంబునకు వచ్చితిమి. మే మిటకువచ్చి వారముదినము లైనది. ఎంతప్రయత్నించినను మిమ్ముల గాంచ దారి మాకాకోటయందు గాన్పించినదిగాదు. కొందఱిసేవకులచే నీరాత్రి మిమ్ముల వధింతురని విని యిచ్చటికి దెత్తురని చెప్ప నిట గాచియుంటిమి. దైవము మాకీకార్యమునందు దోడ్పడెను. ఈహయముపై మీరధిష్ఠించి చామర్లకోటకు జనుడు. మేము మీవెంటనే వత్తుము."

చినరం—ప్రియభటవర్గంబులారా! మీరు నాజీవితమును గాపాడినందునకు మీకేమి యుపకృతిచేయగలను? ముందు నాజీవితకాలమందోపినకార్యము నెఱవేర్చెదను. ఈరాత్రియే మనమటకు బోవలయునా?

భటు—స్వామీ! యిక నొకనిమిష మాగవద్దు. మీరీహయమధిష్ఠించి సాగుడు.

చినరంగారావా హయముపై నెక్కి చామర్లకోటపురాభిముఖు [illegible] బయల్వెడలిపోయెను. రాజసేవకులు నమ్మికగలవారైనచో [illegible] అంత? వారును హయము ననుసరించి బయల్వెడలిరి. పాఠకులారా! భగవద్భక్తుల కేమి కీడుమూడును.

ఆఱవ ప్రకరణము.

—:0:—

శ్లో॥ దాతాదరిద్రః కృపణోధనాఢ్యః - పాపీచిరాయుః సుకృతీగతాయుః
రాజాకులీనస్సుకులీచభృత్యః - కలౌయుగే షడ్గుణమాశ్రయంతి॥
(నీతిశాస్త్రము.)

సద్విజశ్రేష్ఠులకును, యజ్ఞము మొదలగు సత్కార్యములకును, వైవాహికాదికల్యాణమహోత్సవములకును యథావిధిగా దానధర్మములుచేయు లక్ష్మీప్రసన్నులు దరిద్రులుగాను గౌరవహీనులుగాను నగుచుండిరి. ఒకనికి బూటికపుడకయంతయైన నొసంగక తానైన దినక యింటగూర్చుండి దినములు లెక్కపెట్టికొను మూర్ఖులయిశ్వర్యవంతులై వర్ధిల్లుచుండిరి. ధూర్తుడై, దుర్మార్గుడై, చోరుడై, సదా హింసచేయుచుండు చండాలునకు దీర్ఘాయుష్యమును, సద్గ్రంథపఠనీయుడై, సజ్జనుడై, సకలజనహితకరుండైన సుగుణాకరున కల్పాయుష్యమును, ప్రజాధర్మ మెఱుగక ప్రజాహితమును గోరక మానిన సదా స్త్రీలోలురై చరించుచు నంతఃపురమున రెండవ పట్టపురాణివలె గూర్చుండు నల్పహృదయుడు రాజగుటయును, సకలమునిజనబంధుహితుడును, సకలవిద్యాపరిపూర్ణుడును నగు నుత్తమశీలుడు భృత్యుడగుటయును, యీషడ్గుణము లీప్రపంచమున నలుముకొని జాతిమతభేదవిపత్తు లేక తీవ్రముగా సంచరించుచున్నవి. చినరంగరాయు నట్లు చామర్లకోట భటులు సహాయులై గొనిపోయి జగ్గమాందేవి చెంతనిలిపి యామెకు మ్రొక్కిరి. ఆపరమపతివ్రతాశిరోమణి తనయకపుత్రుని జూచి విచారవదనము గలదై "రంగరాయా! సుఖుడవై వచ్చితివా?"

చినరం—అమ్మా! భవత్కృపచే వారల [illegible]
టిని. నీకిదె వందనము.

జగ్గమా—పుత్రికా! చిరంజీవివగుము. నీ వాకారాగృహమున నెట్టియిక్కట్టులఁ బొందితివో! ఎంత విలపించితివో!

చినరం—అమ్మా! దైవచేష్టితములకు మన మేమిచేయఁగలము? వాని నిప్పు డెత్తనేల?

జగ్గమా—తండ్రీ! నీ వెంతధైర్యవంతుఁడవోయి! నీజనకుని పరాక్రమమును, పౌరుషమును, ప్రతాపమును, సుకీర్తియు నిలువఁబెట్ట యత్నింపుము. నీకు వలయుసైన్యభాగముల సిద్ధముఁ జేసికొనుము.

చినరం—తల్లీ! నీయిష్టానువర్తినై మెలంగెద.

జగ్గమాం—ఇఁక నీవు కొన్నిదినము లిటనుండుము. జరుగఁబోవు సంగతులు చూడఁగలవు. వానినిఁ గనిపెట్టవలసియున్నది. జాగరూకతతో మెలంగవలయును.

చినరం—అమ్మా! సకలగుణవీరమాతవగు నీవుండ నాకేమికొఱంత. నీయాజ్ఞానువర్తినై యుందును.

జగ్గమా—పుత్రికా! నీ వట్టి సద్గుణవంతుఁడవే యగుదువు. నీగుణంబు లెఱుఁగనా! నేను ఆదురాత్ముఁ డగువిజయరాముఁ డొనరించిన మోసకృత్యముచే నీవట్లూరక చిక్కితివిగాని నీ వరులకుఁ జేజిక్కువాఁడవును, వారు నిన్నుఁ బంధించువారలునా?

అని చెప్పి యిఁకనీవు భోజనంబునకు లెమ్మని బుజ్జగించి యామె యామందిరప్రదేశమున నొకగదియందుఁ జొచ్చి యేదియో కార్యాలోచన చేయుచుండెను. చినరంగరాయఁడు లోనికిఁబోయి తాను ధరించిన వస్త్రములఁదీసి స్నానమాచరింప నొక సేవకునితో వెడలెను.

ఏడవ ప్రకరణము.

—:o:—

శ్లో॥ సర్వఁపరవశందుఃఖం - సర్వమాత్మవశం సుఖమ్
ఏతద్విద్యాసమాత్సేన - లక్షణం సుఖదుఃఖయోః.

భగవంతా! పరాధీనమైన దంతయు దుఃఖమా? స్వాధీనమైనదంతయు సుఖమా? ఏమనుచున్నావు? ఇవియే సుఖదుఃఖములకు సంక్షేపమైన లక్షణములా? ఏమికారణభూతమాశ్రయించినదోగాని మాప్రభుండగు రంగరాయనృపతి యీనామక్కకోట వచ్చినదిమొదలు విచారహృదయుండై వికటాలోచనాతీతుండై విధినిఁగూర్చియో లేక జననీజనకులఁగూర్చియో లేక తనకుజరిగిన యగౌరవమునకు నభిమానించియో మరి విజయనగరరాజ్యరమాప్రభువైన విజయరాముని వధాలోచనమో గాని నాకేమియుఁ బొడకట్టకున్నయది. ఆప్రభునిఁ జేరి విచారకారణం బడిగి తెలిసికొనవలెను. వెదకఁబోయిన తీఁగ యెదుటనేయుండినట్లు యీమహారా జిక్కడనేయున్నాఁడు. మహారాజా! నీకిదె వందనము.

చినరం—(వినిపించుకొనక) అక్కటా! యాత్మబంధువులైనను, అధికస్నేహితులైనను యెట్టిపురుషు నెట్టిరీతి నవ్మానింపవలెనో వారలే జ్ఞానులై యెఱిఁగియుండవలయును గాని యితరులు చెప్ప సాహసింతురా? నేనిప్పుడు ప్రియమైన బంధువులింట నుంటిని. ఇది యెట్టివారికినిఁ దగదు. ఎంతబంధువైనను హితుఁడుగాని బంధువుగాని వానియింట నొకదినముకన్న నెక్కుడుండరాదు. అట్లుండెనేని వానికిఁ దప్పక గౌరవహాని కలుగకమానదు. ముమ్మాటికిఁ గలుగకమానదు. మొన్నటిదినముననే చెఱనుండి వచ్చితినిగదాయని నన్నుగుఱించి మహోత్సవము సల్పిరి. అది హృదయమున కుత్సాహమొసంగుచున్నను సమిదఁగనిర్ఘరదారపరాక్రముండైన గోపాలకృష్ణరంగరాయక్ష్మావల్లభుని పుత్రుఁడనౌటచే వీరవంశసంజాతుఁడనౌటచే జ్ఞాతు

లగుటచే నా కీకార్యంబులు మిక్కిలి యవమాన మొందఁజేయుచున్నయవి. ఈతఁడు పిఠాపురసంస్థానాధిపతి. నేనా బొబ్బిలిపురీసంస్థానాధిపతిని. మేమిరువురము సమానరాజన్యులము. సవంశీయులము. ఇటులుండియుండ నిక్కడ భటుఁడొకఁడును నా చెంతనుండఁడు. నన్నుఁ గాంచరు. నాకు వలయుకార్యంబులఁ జేయరు. నన్నొకకీటి భావించి దూరస్థులై యుందురు. అక్కటా! యిట్టిపరాభవము సైఁచి యిక్కడెట్టులుందును. రాజ్యముఁ బాసి జననీజనకులఁ బాసి సకలబంధువులఁ బాసి విచారించుచుఁ బరగృహవాసంబుఁ జేయుచు నగౌరవచింతాలోలురై వర్తింపువా రెవరైన నుందురా? అంతటి నిర్భాగ్యుఁడను నేనేగాని యీజగంబున మఱియొక రెవరును లేరు. ఉండినను నిట్టి చింత నొందరు. ద్వారకానివాసా! కృష్ణా! నీకింత దయతప్పుట న్యాయమా? ద్రౌపదీమానసంరక్షణా! యీభక్తునిపై దయఁజూపుము. నా కీయాపద గడనం బెట్టుము." అని అనుకొనుచు నొకకుర్చీపైఁ గూర్చుండి చినరంగరావు సౌధాంతమున విచారించుచుండెను. చెంతనిలుచున్న సీతారాముఁడను విశ్వాసహృదయముఁగల రాజకార్యనిర్వాహక కుతూహలమానసుఁడైన సేవకుఁడొకఁడువచ్చి స్వామీ! రంగరాయప్రభూ! సేవకుఁడిదే నమస్కరించుచున్నాఁడు.

చినరం—ఆహా! అస్మత్ పిత్రు నిజభటుండగు సీతారాముఁడే వచ్చెనా? ఏమి! సంతోషము ఓహో! సీతారాముఁడా ఎక్కడనుండి రాక!

సీతా—సామీ! బొబ్బిలినుండి యిప్పుడే వచ్చితిమి. తమరు ఏదియో యాలోచించుచుండ నెఱుంగకవ నమస్కరించితిని. తమ కామాట వినఁబడ లేదు. దీర్ఘాలోచనా పరతంత్రులై యుండిరని యూహించి మీరు చూచువఱకు నేను మాటాడ లేదు.

చినరం—సీతారామా! ఏమి విశేషములు

సీతా—దేవరా! మీ మనం బెంతయో కాలము విలోకించితిని. మీ రేదియో విచారించుచుండిరి. ఇందులకుఁ గారణ మేమైయుండును. సెలవిచ్చినంతనే యగ్నిజొరవలయుఁదూకు యీసేవకుని కావార్త నెఱిఁగింపరాదా! ఏమి? మీరిట్లు చింతించినఁ బ్రయోజన మేమి? నేను మీ బిడ్డను మీహృదయమునందున్న యావార్త నాకు వినిపింపుఁడు.

చినరం—సీతారామా! ప్రియభటా! నేఁ జెప్పు సంగతులు మిగుల నాశ్చర్యముఁగాను, చింతాక్రాంతముఁగాను, నుండును. నీవు మిగుల జ్ఞానుఁడవు, సకల సంగతులు నెఱింగిన వాఁడవు, శూరుఁడవు, విశ్వాసవంతుఁడవు, అట్టి నీతోఁ జెప్పకదాతునా! ఎవఁడు సకల రాజులతో మైత్రిసలిపి కప్పములఁ గొనుచుండెనో ఎవఁడు మ్లేచ్ఛవంశమున జన్మించి బిరుదులఁగైకొనెనో అట్టి నైజాము చెంత కరుగుటయు దుర్మార్గుఁడైన విజయరామరాజునుఁ ద్రోసి మదీయ బొబ్బిలిపురినే నేనేలుటయు, సకల దిగంతవిశ్రాంతకీర్తిమంతులైన రావువారి గౌరవముఁ దక్కించుటయును ఉద్భటాచలకీతినున్న నాకోట నేఁగైకొనుటయు నివి జరుగవలయు నేనీపురమునందుండఁజాలను. ఆత్మబంధువులైనవారీయింట నుండఁదగదు. దాయాదులచెంత నుండఁగూడదు. అట్లుండి వంచకత్వంబు నొందుటకంటెఁ జచ్చుటమేలు. సీతారామా! ఎవఁడుమనకు సకల దుఃఖములకుఁ గారణభూతుఁడై యుండెనో, ఎవఁడు దుర్మార్గోపన్యాసకుఁడై, మాయకాఁడై, చండాలుఁడై, క్షత్రియనామముఁ దాల్చి జీవించి సుఖమందుచుండునో ఎవఁడు నన్నవమానించి చెఱయందుంచి తుచ్ఛకార్యములాచరించెనో అట్టిరామరాజును సంహరించునంతవఱకు నామనంబు శాంతింజెందదు.

సీతా—స్వామీ! రంగరాయప్రభూ! మీకే మాత్రమున కే విచారింపవలయునా? మీవలె కష్టములుపడి తుదకు దైవబలముచే

సుఖము దినవార లనేకులున్నారు. షట్చక్రవర్తుల చరిత్రములు జ్ఞప్తికిఁ దెచ్చికొనుఁడు. ప్రపంచమునఁ బ్రఖ్యాతిఁజెందిన వీరులయందుఁ గాని రాజరాజులఁగాని దుఃఖమొందక యూరకే యుండువారు లేరుఁ గావున రాజచంద్రా! ఊరకే దుఃఖింపకుఁడు ముందు కార్యాలోచనకుఁ గడంగుఁడు. మీవంటి మహాపురుషులిట్టి యవసరమున ధైర్యముఁ దెచ్చుకొనుటుచితము.

చినరం—సీతారామా! యెల్లి నీవు సకల పరిజనులకుఁ దెలియపర్చి నైజాము ప్రయాణము సిద్ధపరుపుము. "కష్టే ఫలే" యెన్ని పనులుచేసియైన మదీయహస్తగతమైన బొబ్బిలి మరలఁ గైకొనునంత వరకు మీరు విశ్వాసవంతులై కడుసమర్థులై యుండుఁడు. బొబ్బిలిఁ గైకొనుటొండె లేక చచ్చుటొండె రెండింటిలో నేదోయొకటిజరుగవలె.

సీతా—స్వామీ! మీ చిత్తమురీతి వర్తించెదము. మన ప్రయాణ మితరుల కెరుకయై యుండఁగూడదు. మీరు సహజశౌర్యసాహసము లనెడి సతిమతల్లులఁ జెంత నిలువనీయక కొంతకాలము పాసియుండినచో మన కీరాచకార్యము సమకూడఁగలదు. తమరు మిగుల శాంతముతోఁ బూని పనియొనర్చిన నీకార్యము అప్రయాసముగాఁ జేకూరును. మీజనకుఁడు పూర్వము రాజ్యము సంరక్షించు సమయమున నైజామునర్దారు సతీమణి పురిటికై పుట్టినింటికిఁబోయెడి సమయమునఁ బ్రసవసమయమైనందున మన రాజుగారితోఁ జెప్ప వారి నీ బొబ్బిలియందుంచి సకలోపచారములు దాసదాసీజనంబులచేఁ జేయించి వారిగృహంబునకు వారినిఁబంపిరి. ఇక్కడఁ జన్మించినవాఁడే! ఇప్పుడక్కడ సర్దారుగా నున్నాఁడు. మన మటకుంజనినచోఁ దప్పక మనపని సాఫల్యతనొందఁగలదు.

చినరం—సీతారామా! నీవు చెప్పినదంతయు నిజమేయగును. దైవముపై భారముంచి వెడలుదము. ముందుజరుగు కార్యమేమగునో

మన మెట్లూహింతము? వాఁడు మ్లేచ్ఛుఁడుగా! నా బొబ్బిలి నాకిప్పింపుఁడని కోరుదును. అంగీకరించిన సరే లేనిచో వాని ననేక వైరిహరణ ప్రతాపహేతిచే వానిశిరంబుద్రుంచి పైసంగతి యోచింతము. మీరు తగువార లాయుధములు ధరించి వీరవస్త్రాలంకృతులై రండు. నేనును సిద్ధముగా నుందును. ఈసంగతిమాత్రము మొదలకుఁగాని యింట నుండువారలకుఁగాని తెలియఁజేయకుఁడు. ఈరాత్రి ఒకటిన్నరగంటలవేళ బయలుదేరుట మంచిది. కనుక మీరు వెడలుఁడు. అని చెప్పి చినరంగరావు కార్యాలోచన తొందరచే మఱియొక గదియందుఁ జొచ్చి యేవియో గైకొనఁబోయెను. సీతారాముఁడు మొదలుగాఁగల విశ్వాసహృదయులగు సేవకులు తాము తమతమ నివాసస్థలములకుఁ జనిరి.

ఎనిమిదవ ప్రకరణము.

—:o:—

గీ. ఇష్టమగునేని నన్నియు ♦ నిచ్చివేయు
నిచ్చగల్గక యుండిన ♦ నిలువఁదరమె
దుర్గుణము సద్గుణముతోడ ♦ దూగుచుండు
తురకదర్బారు నెటులైన ♦ కరకుభువిని.

మహామండల మండనాయమానంబైన భూమండలమున సకల సంపదలకుఁ బుట్టినిల్లై సకలవస్తుసముదాయములకు నాటపట్టై సకల విచిత్ర వస్తుమయమై, సంతతానంద నిలయమై, సకలవిధజన సమూహనివాసస్థలంబై, సకలమ్లేచ్ఛనికారమయమై, నైజాముచేఁ బరిపాలితంబగు హైదరాబాదు పట్టణంబు మిగులవర్ణనాతీతమై ప్రపంచమున వన్నెకెక్కియున్నది. ఒకనాఁటిమధ్యాహ్నసమయమున నైజాము కొందఱమంత్రులఁబిలిచి అమాత్యవరులారా! ఈజగంబున ను

న్న క్షత్రియవీరులలో భుజబలపరాక్రమవంతుఁడై, నిజభుజాశ్రితరాజన్యచూడామణియై, రణరంగవిశారదుఁడై, శౌర్యధైర్యస్ఫురితశూరవరేణ్యుఁడై యున్న రాజులలో గతించినవారియందుఁగాని యిప్పుడు పాలించుచున్నవారియందుఁగాని యెవ్వరైన నొక్కరున్నచో మీరుఁ దెలిసినంతవఱకుఁ జెప్పుడు ? అని తన సభాస్థలియందున్న మంత్రుల నడిగెను. అప్పుడు బలిష్టకాయుఁడును బాహుపరాక్రముండును నగు నలుబదియేండ్లవయస్సుఁ గలిగిన యొకమంత్రి నిలిచి రాజాధిరాజా !

బహుపుణ్యక్షేత్ర ప్రకాశితమైన యీభూమండలమున శ్రీమతంబై, సమస్తసంపదలకు నిలయమై, ఫలవంతమై, పురాతనంబై, యనేక పద్మనాయకవంశ సంభూతరాజన్యచూడామణులచేఁ బరిపాలితంబై, శౌర్యధైర్యపరాక్రమ వితరణదానగుణాలయులగు వెలమరాజన్యులేలుచుండెడి బొబ్బిలిపురంబు గలదు. అందు సహజశౌర్యప్రతాపమూర్తియగు గోపాలకృష్ణరంగరాయుండు ప్రభుండు. ఆపురుషుఁడే జగద్విఖ్యాతుండు ఆరాజమార్తాండుఁడే! సంగరరంగ నిపుణుండు. ఆ ప్రచండమూర్తియే! సుస్థిర సామ్రాజ్యలక్ష్మీపతి. ఆరాజసింహుఁడే మీరు వాక్రుచ్చిన పురుషాగ్రగణ్యులలో మొదటివాఁడు.

నైజాము—అమాత్యవరా ! ఆతఁడిప్పుడుండెనా ?

అమా—స్వామీ! ఆసాహసప్రతాపమూర్తి ! మహాసంగరరంగమధ్యంబున మరణంబుఁ జెంది వీరస్వర్గంబుఁ జొచ్చినాఁడు.

నైజాము—ఇప్పుడా పురంబెవ్వరి యధీనమందున్నది ?

అమా—పూసపాటివిజయరామరాజ పౌత్రుండగు చినవిజయరాముని యధీనమందున్నది.

నైజాము—(లోపలనేదియో యాలోచించుకొని) అమాత్యుఁ ? బొబ్బిలిపుర సింహాసన మధిష్ఠించుటకు నిప్పుడా రంగరాయని పుత్రులుగాని పౌత్రులుగాని లేరా !

అమా—స్వామీ ! ఆ బొబ్బిలిపురంబు రంగరాయని పుత్రుండగు చినరంగరాయునిది. అదిమాయచేసి విజయరామరాజు గైకొని వానినిఁ గారాగారంబున నునిచెను.

అమాత్యవరుఁడీక మాఱుపలుకక నిలుచుండెను. నైజాము సరే! యిఁక మీమందిరములకు మీరు పొండు. అని చెప్పి సింహాసనము దిగి తానును వెడలెను. పాఠకులారా! నైజామారీతి మాట్లాడుచు వెంటనే యేదియో యాలోచించి సింహాసనముడిగ్గి కార్యాలోచనుండై బోవుటకుఁ గారణమేముండెనో గదా ?

తొమ్మిదవ ప్రకరణము.

—:o:—

ఆ. వె. కృతయుగంబు వాఁడొ ♦ త్రేతాయుగంబునఁ
బోడమినట్టి వీర ♦ పురుషవరుఁడొ
కాక ద్వాపరమునఁ ♦ గలిగిన వాఁడొ కా-
కలియుగమున నిట్టి ♦ ఘనుఁడుగలఁడె.

సకలభూతములయొక్కయు నంతరంగములందు ధ్యానముఁ జేయఁదగిన వాఁడవు. పరమాత్మస్వరూపుఁడవును నగు శ్రీకృష్ణా ! నేటికి నాకోరిక సాఫల్యము నొందగలుగుటకును నాజనకుని ఋణముఁ దీర్చుటకును మదీయవంశరాశికిఁ బేరుఁ దెచ్చుటకును నిజప్రతాపవీర ప్రదర్శనకాలమును సమీపించినవి. నైజాము మిగుల గౌరవాదరణములతో మదీయ వాగ్ధోరణిఁ గాంచి సర్వసైన్యాధిపతినిఁ జేసి సకలాస్త్రసాధనములిచ్చి సకల వీరులకుఁ దెల్పి జోధుపూరు దుర్గము ముట్టడింపననుజ్ఞయిచ్చెను. సకలసైన్యాని వీరవర్గసముదాయ శేఖరులారా ? నేఁ జెప్పు వాక్యములు బాగుగా నవలోకింపుఁడు. మనమిప్పుడు [illegible] పఁబోవునది జోధుపూరదుర్గము. అందు విఖ్యాత బాహు [illegible] న రాజపుత్రు లనేకులున్నారు. వారితో మనమిప్పుడు [illegible]

యఁ బోవుచుంటిమి. మీరు వెనుదీయక రాజభక్తితో మహారణమొనరింపుడు. మీరక్త మీసంగరంబునఁ బారఁబోసియైన శత్రువర్గమును దునుమాడ సమకట్టుడు నిరాయుధులగు యోధులపై నురుకనెంచకుఁడు. మనమీ సంగరమున శత్రుసేనలను శత్రుదుర్గమును భేదించినచో, బూర్వుల పౌరుషప్రతాపములకు వన్నెవెట్టఁగలిగిన వారమగుదుము, అని చినరంగరావు నైజాము సర్వసైన్యమునకు సైన్యాధికారియై జోదపూరుదుర్గమునకు యుద్ధసన్నద్ధుండై రావుకులసంజాతుండైన గోపాలకృష్ణ రంగరాయునకు సుతుఁడనౌదునేని నిజభుజబాహుబలిదోస్సార వంతులును పౌరుషవీయులునునగు వెలమవంశరాజచంద్రుఁడనౌదునేని పతివ్రతాతిలకంబగు మల్లమాదేవియో నాజననియగునేని జోధపూరు దుర్గము శత్రులతోపాటి నాకరవాలంబున కెరయగుఁగాక నాతీవ్రప్రతాపాగ్ని ప్రజ్వరిల్లుఁగాక సకలహితామాత్యవర్గంబును సంసింతురుగాక.

అని, ప్రచండరోషణమూర్తియై జోధపూరుదుర్గాభి ముఖముఖము గాసేనలనడిపించుకొనిపోయి దశమదివసంబు లాదుర్గభేదనోపాయములుచేసి యుపాయముచేయనెంచి జాగరూకతతో దుర్గముచుట్టును సంచరించుచుండిరి.

ఓవీరులారా యీప్రపంచమున బుట్టినవాడు గిట్టకమానడు. ఎప్పుడో యొకప్పుడీ లోకమును విడువక తప్పదు. బ్రతికియుండి పరాభవములఁ బొందుటకంటె జచ్చిగౌరవమందుట మేలు నేను చచ్చినసరే సంగరరంగమున శౌర్యధైర్యసాహసాదులతోఁ జచ్చితినని పేరొందఁగలను. భగవంతుఁడుదయామయుడు మనమిందుఁ జచ్చినచో రాజభక్తి విడువనివారమగుదుము. గెలిచినిలిచితిమా భగవంతునిసకలప్రజలను మెప్పించినవారమగుదుము కాబట్టి మనము మరణమునకు జంకమనియు యుద్ధరంగమునుండి వెనుకఁ జనమనియు నొక

మాటు ప్రమాణములు చేయుఁడు అని చెప్పె. రంగరాయుని మాటలకు తక్కిన సేననాయకులందఱు ఖడ్గములుచేతఁబట్టికొని మహావీరా! యీయుద్ధమున మేము గెలువవలయు లేక మరణము నొందవలయు వెనుకకు మాత్రము మఱలము. అని నొక్కి చెప్పిరి.

అంత రంగరావు గొప్ప ఫిరంగుల జోధపూరు కోటబురుజుల సమీపమునకు లాగించుకొనిపోయి వారి సేనలో నతిధైర్యముగాఁ బనిఁజేయుచున్న క్యాదర్ జంగు, యుమ్లాసేన్, మొదలగు సంగరనిపుణులచేతఁ బనిఁజేయింపఁ జొచ్చెను. ఒక మూలనుండి దారుణములగు ఫిరంగిగుండ్లు కోటలోనున్న రాజపుత్రులపైఁబడి నాశనముఁ జేయుచుండ రెండవ మూలనుండి మఱికొన్ని గుండ్లువచ్చి కోటగోడలను గుభాలుగుభాలుమని పడఁగొట్టఁ జొచ్చెను. దక్షణదిక్కుననున్న కోటభాగము బలహీనమై పోయెను. ఆవైపు బురుజుమీఁద జయనాధరావు, ఐదువేలమంది సైనికులతో నిలచి సంగరమాచరించుచుండెను. యాబురుజులకెదురుగా నేలసొరంగము త్రవ్వి యందు తుపాకిమందుకూరి దాని నంటింపఁ జేసెను. ఆగని బ్రహ్మాండము గడగడ వడకునంతటి ధ్వనితోఁ బగిలి దక్షిణదిక్కున నున్న కోటగోడను అనువదియడుగుల పొడగున ఫెళ్లుమనిఁ గూల్చెను. అతిధైర్యముగా నాచెంత సంగరము చేయుచున్న జయనాధరావు, సేనానులును, మంటను మండిపోయిరి. ఆదారిగుండా మహమ్మదీయ సేనలనుఁ బురికొల్పి రంగరావు కోటలోనికిఁ బ్రవేశించెను.

కోటలోనున్న శత్రులు లోపలిబలము క్రమక్రమముగ క్షీణమగుటయు పయిసహాయము రాకుండుటయుఁ జూచి జోధపూరున కంత్యకాలమాసన్నమైనదని గ్రహించి వీరలైనంతవఱకుఁ బోరాడియుఁ బోదుచుకొనియు మరణించిరి. రంగరావు కోటలోనున్న రాజపుత్రులతో సంగరంబాచరించుచు నెక్కడఁజూచిన తానెయై కన్పట్టుచుండెను.

తిండికి సరకు లంతకంతకుఁ లేకపోవుటచే జోధపురరాజు వానినిఁ దెప్పించుకొనుటకు వీలు లేకయు సేనయావలకుం బారిపోవుటకుఁ దుస్సాధ్యమగుటచేతను శత్రుసేననుఁ గూల్చుట స్వప్నవార్త యగుటచేతను యరవీరరాయలు సిగ్గుపడి కోట విడచిపాఱిపోయెను. జోధపూరు దుర్గము రంగరాయఁ డాక్రమించి నైజాము పతాకము ప్రకటించెను. మ్లేచ్ఛసైనికులు జయజయ ధ్వనులతో జోధపూరు దుర్గముఁ బ్రవేశించి రంగరాయుని సాహసమును నొక్కసారి గొబ్బునఁ బొగడిరి. రంగరావు దిగ్విజయంబు నొంది జోధపూరు శత్రుల నుక్కుమడిచి నైజామునకు లేఖఁ బంపెను. వెలమవంశ మణివైన రంగరాయా? నీ శౌర్యము వర్ణింప నేరితరము.

పదియవ ప్రకరణము.

—:o:—

గీ. పద్మనాయక పుత్రుండు ♦ బాహుబలుఁడు
సంగరంబున వెనుదీయఁ ♦ జాలఁడెపుడు
జనకకీర్తిని నిల్పఁగఁ ♦ జాలినాఁడు
రంగరాడ్విభుసుతుఁడు చిన్న ♦ రంగరావు.

హైదరాబాదునందు కల్లకల్లోలము జనించెను. రాజకీయయుద్యోగు లందఱు నేమియుఁ దోఁచక సంచరించుచుండిరి; యోధవీరులు నిరుత్సాహులై యేదియో యొకవార్తకై నిరీక్షించుచుండిరి. పురజనులెల్లరు నాలోచనానిమగ్నులై యుండిరి. రాజదర్బారు నమాత్యబృందముతోడను యోధవీరసముదాయముతోడను నిండియుండెను. అందు నైజాము రోషారుణితలోచనుండై సింహాసనముపైఁ గూర్చుండియుండెను. దర్బారు నిశ్శబ్దముగ నుండెను. ఒకరితో నొకరు మాటాడక మిన్నకుండిరి. అప్పుడు నైజాము "యమాత్యులారా! బొబ్బిలిపురాధీశుండైన గోపాలకృష్ణరంగరాయుని పుత్రుండు చినరంగరావు

జోధపూరుముట్టడిని గుఱించి మనతో నెన్నియోఁ బ్రగల్భములఁ బల్కి సంగరరంగమధ్యమున దూఁకెను. అచ్చ టేమయ్యెనో యేమియుఁ దెలియలేదు. వారుపోయి పక్షమదివసంబులు గావచ్చినది. మీ యభిప్రాయ మేమి?" శత్రులెల్లరు నొకరివదనంబు మఱొకరు చూచుకొనుచుండిరి. ఒకరినోటనుండియు నేమియు వినఁబడుటలేదు. నైజా మేటుఁదిన్న బెబ్బులివలె నేత్రాగ్నిఁ బ్రజ్వరిల్లఁ జేయుచుండెను. ఇంతలో యోధవీరుం డొకఁడు సభామధ్యంబునకు వచ్చి నైజామునకు సలామొనర్చెను.

నైజాం—నీవిప్పు డెచ్చటినుండి వచ్చితివి?

యుద్ధవీ—సర్కార్! నేను జోధపూరునుండి శౌర్యరాసియగు చినరంగరాయప్రభుం డంప వచ్చితిని.

నైజాం—యోధవీరా! విశేషములేమి? శత్రుదుర్గము రంగరాయఁడు భేదింపఁగలిగెనా?

యుద్ధవీ—సర్కార్! మీకన్నిసంగతులు తెలియఁగలవు. ఈ యుత్తరముఁ జూచుకొనుఁడు. అని యుద్ధవీరుఁడు తాను దెచ్చినలేఖను నైజాము కందిచ్చెను. నైజా మాకమ్మఁ గాంచెను. నాలుగుసారు లాద్యంతములు పరిశీలించెను. అమాత్యవరులారా! యుద్ధవీరులారా! నేటికి మనకొక పద్మనాయకసింహరాజము దొరకినది. జోధపూరుదుర్గము మనపాలైనది. ఈసింహపరాక్రమముచేత నింకెన్నియో దుర్గములు సంపాదింపఁగలము. చినరంగరాయా! నీప్రతాపము వేనోళ్లఁ బొగడవలెను. రాజకేసరమా! నీవంటి శూరశిఖామణిని నేనెందును జూడఁబోను. ఏమి నీసాహసము! ఏమి నీపరాక్రమవిజృంభణము! ఏమి నీవచోనిపుణత్వము! యుద్ధవీరులారా! అమాత్యులారా! చినరంగారాయఁడు జోధపూరునుండి వ్రాసినయుత్తరమును జదువుచుంటిని. మీరెల్లరు నీశౌర్యధైర్యపటిమాదులు వినుఁడు.

శ్రీ శ్రీ హైదరాబాదు నైజాము వారి సన్నిధికి—
రావు చినరంగరావు వ్రాయు విజ్ఞాపనము.

అయ్యా,

అట్లు మీయాజ్ఞానువర్తినై జోధపూరు ప్రవేశించి దుర్గముట్టముఁ గావించితిమి. అట్టికోట యీప్రపంచమున లేదనిఁ జెప్పఁగలను. బురుజులు మిక్కిలి ధృఢముగా నున్నయవి. రాజపుత్రులు వేనవేలా బురుజులపైనుండి తొమ్మిది దినములు సంగరంబాచరించిరి. అప్పుడు మేము కోటకు సొరంగముఁ ద్రవ్వి మందు దట్టించి పదునొకండు సారులు పేల్పించితిమి. వానికిని దుర్గము చిక్కినదిగాదు. తదనంతరంబ యిరువది ఫిరంగులు దట్టించి సొరంగమున మందుతో వానిని దట్టించి పేల్పింపఁబ్రేలయకాల మేఘగర్జితమురీతి బ్రహ్మాండమంతయు నొరుగుచున్నదాయనునట్లు కోటపగిలి పటాపంచలైనది. మేమంత కోటఁజొచ్చి మహారణమొనరించి దుర్గముఁజేపట్టి నైజాముపతాకమును నెత్తితిమికావున నూతనదుర్గమును గాంచుటకై ప్రభులగుమీరలువచ్చి మీయాధివీపుల నొకసారి తిలకింపవేఁడుచున్నాను.

ఇట్లు
రావు చినరంగరావు.

నైజాముమిక్కిలి సంతుష్టిజెంది జోధపూరుదుర్గమునకుఁబోవ నమాత్యవరులకును యోధవీరులకును పురజనులకును దెలియఁజేసి తనునూతనదుర్గములభించుటచే, నంతఃపురమున దెలియఁబఱప వారలకనుజ్ఞయిచ్చి యంతఃపురమునకుఁ జనియెను.

యోధులును, అమాత్యులును, ఉత్సాహవంతులై వారివారి గృహంబులకుఁ జనిరి.

పదునొకండవ ప్రకరణము.

—:o:—

గీ. అన్నియెడలను దనకన్న ♦ నధికుఁ డెవఁడు
జగమునందున లేఁడంచు ♦ సంతసించి
గర్వపూరిత హృదయుఁడై ♦ గానఁబడెడు
తుచ్ఛుఁడీభువి దూఱుండు ♦ దప్పువఱకు.

వచాడంబరమున నుత్తరకుమారుండును త్రికాలోచనయందుఁ గౌరవేశ్వరుఁడును నగు చినవిజయరామరాజు విజయనగరమును మిగుల శ్రమతోఁ బరిపాలించుచుండెను. అతని హృదయమెప్పుడు బొబ్బిలివారిపైనే యుండును. కాని వానికి వెలమనాయకులు సరకుఁగొనక ప్రక్కలోబల్లెమై యేదో యొకయవమాన మాత్రమునకుఁ గల్పించుచుండుటచే వానికసూయమెండై దుష్టహృదయుఁడై మాయోపాయముల కొఱకాలోచించుచుండును. అతని జన్మమే మహాకార్యాలోచనమయమైనది. విజయరాముఁడు విజయనగరమున నీరుండగు వెలమవంశమణియైన చినరంగరాయునిగుఱించి చింతనున్న యమాత్యునితో నేదియో మాటాడుచుండెను. “పాఠకులారా! ఆవాగ్ధోరణివిందమురండు”

విజయ—మంత్రివరా! బొబ్బిలివారనునంతనే నాకెక్కడనుండి వచ్చునో మితిలేని కోపమును, భయమును, నొకటివెంబడి నొకటి వచ్చుచుండును. వారెప్పుడును మనకగౌరవము చేయుచుండుదురు. బొబ్బిలి చేపట్టినను నాకాభీతిమాత్రము పోలేదు. యింమునకుఁ గారణమేమైనన్నదాపమి!

మంత్రి—రాజా! ఆబొబ్బిలి వెలమల శౌర్యలక్ష్మికి మనముఁగాక యితరులలో నెవరైనఁగూడ భీతిఁజెందకమానరు. ఆపురసామ్రాజ్యమునకు వన్నెదెచ్చినవారీవెలమరాజన్యులే! అందున గో[illegible] రంగరాయఁడొనరించిన సాహసమునకు మతింతవన్నెకెక్కినది.

విజయ—మంత్రీ! మనమూరీతి చినరంగరాయుని బందీగారంబున నునిచి నాటిరేయి వధింప కింకరులతోఁ బంప వారిని సంహరించి ఎందుఁ బోయెనోగదా!

మంత్రి—రాజచంద్రా! ఆవీరుండు వారిని సంహరింపఁజాలకయుండునా! ఎటకుఁ బోయెనో! ఏమెఱుంగఁగలము. మనపై నెంత రోకసితో నాతడుండెను. ఎప్పుడోవచ్చి తనకోపముఁ జూపకపోడు. యిదినిశ్చయము.

విజయ—ఆతనిజాడఁ. దెలియుటకై కొందఱుఁబోయిరి. గదా! వారువచ్చినారా లేదా! యింతవఱకు రాకపోవుటచే వారుకూడ హతులైనట్లు దోఁచుచున్నయది.

మంత్రి—ఏమూహించుటకు నేమియుఁ దోఁచకున్నయది.

విజయ—మంత్రీ, నీవింక నాతనిజాడకై మఱికొందఱఁ జారులఁబంపుము. తరువాత సంగతి నాలోచింపవచ్చును. యింక నేఁబోయెదనని విజయరాముఁ డంతఃపురమునకుఁ బోయెను.

"సచివుఁడును నేదియో యనుకొనుచుఁ దననివాసమందిరమునకుఁ జనియెను. దుష్టులకు దుష్టయోచనలేగదా? సదా చెంతనుండును."

పంద్రెండవ ప్రకరణము.

—:o:—

గీ. నారికేళంబు నందున ♦ నయముతోడ
జలమువచ్చెడి రీతిని ♦ జగతియందు
ధనమునటులనె వచ్చును ♦ తరుగనదియె
వెలగకాయను కరిదిన్న ♦ వెడలురీతి.

చినరంగరాయా! నీశౌర్యము, వర్ణనాతీతము, నీపరాక్రమము [illegible]ము, నీయౌదార్యమునకు దయారసమునకు నీసాహసమునకు సంతసించితిని. నీకేమికావలయును! నీయిచ్చవచ్చిన వస్తువులఁ గోరుకొ

నుము. అగ్గిజోధపూరుకోటలో సభాసీనులై యున్న సమయమున నైజాము రంగరావును ప్రేమతో నడిగెను. రంగరావు నిర్మలహృదయుఁడై పద్మనాయకవంశంబున కాటపట్టయి శౌర్యధైర్యసాహసాదివితరణకృత్యములకుఁ బుట్టినిల్లై గోపాలకృష్ణరంగరాయ క్షమావల్లభ పరిపాలితంబైన మాబొబ్బిలిపురరాజ్యలక్ష్మిని మాకిమ్ము. మాస్వతంత్రము ఢంకానౌబతు, డాలు, కత్తి, రాజబిరుదంబు, మొదలగు క్షత్రియలాంఛనములు మాయవి అట్టివి. మాయవిగాన, మావి మాకిమ్ము. యిదియేనాకోరిక ?

నైజాము సంతోషహృదయుఁడై రంగరాయా! నీకోరికఁ దీర్పనెంచితి నీకావలయు కరిహయచయంబులును, భటసంచయంబును, సైన్యభాగములును, దీసికొనిపొమ్ము నీవా! వీరుడవైతివి నీపౌరుషము జగద్విఖ్యాతమగుఁ గాక నీవా బొబ్బిలి సింహాసన మధిష్టించునంతవఱకు యీసర్వసైన్యమునుఁ గొనిపొమ్ము సందేహింపకుము నీక్షేమము తఱచు తెలియఁ జేయుచుండుము. యేదేని దుర్గము బట్టనెంచినచో నీకు వార్తఁ బంపుదును. నీశౌర్యము మూర్తీభవింపఁజేయ రమ్ము నీనా చంద్రార్కము ప్రతాపవంతుఁడవై జగద్విఖ్యాతి నొందుదువుగాక.

పదమూఁడవ ప్రకరణము.

—:o:—

విజయనగరమంతయు నల్లకల్లోలముగా నుండెను. శత్రుసేనలు వచ్చి కోటముట్టడించిరని తెలియగానె చినవిజయరామరాజు నిశ్చేష్టుఁడయ్యెను. ఏమి పలుకనేరకఁ బోయెను. మంత్రి సముదాయము దుర్ఘటములతో నేమిచెప్పి పుఁకొల్పుదమన్నను వారికట్టిసమయమున నట్టికార్యములు చేయ వీలు చిక్కనదికాదు. ఏమిచేయును శత్రు[illegible]క్క నగారాంమ్రోత విజయరాముని కర్ణపుటంబులఁ జేదించుచుండె

ను. ఆసేన ఎవరిదైయుండెనో యని వేరేయోచింపనేల! చినరంగరాయడదే యని వారు దృఢపఱచుకొనిరి. ఒకరి వదనంబు నొకరు గాంచుకొనుటయేగాని మఱొకటి లేదు. విజయరాముఁడు మంత్రితో మంత్రివరా! ముందు కార్యాలోచనంబేమి? సంగరంబుఁ జేయుదమా లేక చేతులు జోడించి వాని రాజ్యము వానికప్పగింతమా ఏమి యోచన? యని వక్కాణించి యడిగెను.

మంత్రి — రాజా! ఆచినరంగరాయఁడు పదతాడితభుజంగంబువలె శౌర్యము గ్రక్కుచు మనకోట ముట్టడించి యున్నాఁడు. వానినిప్పుడు రణమున గెల్చుటకు నేరికిని దరముగాదు. కావున మనము వాని దెసకుఁ బోయి యుట్టిరీతి విన్నవింతము. వారి రాజ్యము వారికిచ్చుటయే శ్రేయస్కరము. గాని పృథాగ్రహణమునకుఁ దూఁకుట తప్పుగాఁ దోఁచెడిని.

విజయరామరాజు ముందుగ నొకచారునటకుఁ బంపించెను. ఆ చారుఁడు నేఁ జెప్ప యోధవీర యమాత్య సహితముగా బయల్వెడలి చినరంగరాయని గుడారమునకుఁ బోయెను. అక్కడ రంగరాయ వీరిరాకకు నిరీక్షించుకొనియుండుటచే వారి కుచితాసనములఁ జూపించి కూర్చుండ నియమించెను. అప్పుడు విజయరామరాజు రంగరాయా? ఎఱుగక చేసిన పూర్వపు కార్యములన్నియు మరచి నాయందు దయయుంచుము. జనకునికీర్తి నిలిపితివి నీరాజ్యము నీవుచేకొని పరిపాలనంబు జేసికొనుము యింతటినుంచి నీకును మాకును ఏవిధమైన విరోధము నుండఁగూడదు. నాసొంతముగానున్న నూటయేబది హయములు మావటీలును, నీకు కానుకగా నిచ్చితిని, గావున నీవింక మాపైదయదలిచి సర్వసేనాసమూహముతో వెడలి బొబ్బిలి సింహాసనమధిష్టింపుము. అనిచేతులు రెండును బట్టుకొని రంగరాయని బతిమాలెను. రంగరాయఁ డంగీకరించి విజయరామరాజా! నీయౌదార్యమునకు సంతసించితిని. నీవింక నీమందిరంబునకుఁ బొమ్ము. మేమును మారాజ్యలక్ష్మింజేరఁబోదుము. ఇఁక నీవు సుఖవంతుఁడవై యుండుము. అని చెప్పి కొంతవఱకుఁ విజయరాముని సాగనంప దగువారల కనుజ్ఞయిచ్చితాను తానుసకలసేనానంచయముకుఁ రేపు బొబ్బిలికి ప్రయాణము సల్పుఁడని చెప్పి సంతుష్టాంతరంగహృదయుఁడై తగువారలతో బ్రసంగింపఁజొచ్చెను.

పదునాల్గవప్రకరణము.

బొబ్బిలిపుర సామ్రాజ్యలక్ష్మి ధవ్యత నొందితివి. బలపరాక్రమ శౌర్యధైర్య సాహసరణ వీరచంద్రికాంతిసమాన శూరవరేణ్యునిచే జిక్కితివి. పద్మనాయకవంశ చూడామణులచే నలంకృతంబైతివి సకలశత్రు సముదాయమును హరింప జేసితివి, నీయందు వేఁటపురులఁ బడసితివి, నీయట్టిసౌభాగ్యరాసీ పృథ్వియందులేదు. నిన్నేవేడి భూపతి యంతటి మేటివీరుఁడీజగంబున లేదు. నీయందున్న భటవర్గమెందునూ లేదు. నీచెంతఁజేరియున్న ప్రతాపము మరెచ్చటను గాంచము. నీకుసహజవైరకరపురంబగు విజయనగరంబును ద్రొక్కితివి. నీవచోనిపుణత్వ మెంతయు వర్ణనాతీతము, ప్రపంచంబున భవదీయ నామములు వినంతనే శౌర్యమెట్టివానికైన నుద్భవించును నీయందున్న సింహాసన త్రైలోకంబున లేదని చెప్పగలము. నీసింహాసనంబున సుఖాసీనుఁడై తేజరిల్లుచుండెడి చినరంగరాయ చక్రవర్తి అఖిలైశ్వర్యవంతుడై, ఆయురారోగ్యవంతుఁడై, బాహుపరాక్రమ వంతుఁడై, చతురర గంభీరవాగ్ధోరణీవంతుఁడై, సత్కవిపోషకుఁడై, భక్త జనపోషిత

హృదయుఁడై, ప్రజాహితుఁడై, ధర్మనిరతుఁడై, సూర్యచంద్రాది నక్షత్రములున్నంత వఱకు మేటికీర్తితో నిన్ను బరిపాలించుఁగాక, సద్గ్రంధ రాజములయందు బ్రకాశించుచుండుఁగాక, సకల సత్కవిశ్లాఘాపాత్రుఁడై, యుండుఁగాక యని భగవంతుని బ్రార్థనఁజేయుచు సకలసైన్య సముదాయమును, సకలప్రజలును, సకలబంధువులును, జయజయ ధ్వనులు గావింపుచుండ చినరంగరాయ చక్రవర్తి, బొబ్బిలిపురసింహాసన మధిష్ఠించెను, నింగినుండి పుష్పవర్షము గురిసెను, నాటినుండి చినరంగరావు ధర్మనిరతుఁడై, ప్రజారంజకముగా రాజ్యపరిపాలన మొనరింపుచు, శత్రులకు దనపేరువిన్నంతనే భీతిగొల్పుచు, మిగులకీర్తితో రాజ్యపరిపాలన మొనరించుచుండెను.

సర్వదా పద్మనాయకవంశ రాజచంద్రులకు భగవంతుఁ డాయురారోగ్యైశ్వర్యాభివృద్ధియు, వైరిహరణ వీరప్రతాపమును, ఇచ్చి రక్షించుచుండును గాత.

సంపూర్ణము.

END OF
TITLE